జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 10 అక్టోబర్ 2026 పేజీలు:18





## నాగార్జున లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు..

**నూతనకల్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

వివరాలు 2లో

# రాహుల్‌కు ఒక న్యాయం..

# తెలంగాణలో ప్రతిపక్షానికి మరో న్యాయమా?

- కాంగ్రెస్‌ది ద్వంద్వ నీతి.. రేవంత్‌ది డైవర్షన్ రాజకీయం!
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా? రైతుల సమస్యలు పట్టించుకోకుండా ప్రతిపక్షంపై పోలీసుల ప్రయోగమా?
- తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ ధ్వజం



**తుంగతుర్తి, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** ప్రతిపక్షాల నిరసనల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే, డా. గాదరి కిశోర్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ నిరసనలు చేపడుతుంటే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు.. తెలంగాణలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ నిరసనలు చేపడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీకి ఒక న్యాయం.. తెలంగాణలో ప్రతిపక్షాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

వివరాలు 2లో



## సమాచార హక్కు అమలులో నల్గొండకు రాష్ట్రస్థాయి అవార్డు..

- సెక్షన్ 4(1)(బి) అమలులో ఉత్తమ పనితీరు..
- గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న..
- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ - అధికారుల సమష్టి కృషికి గుర్తింపు.. సమాచార వెల్లడిలో ఉత్తమ పనితీరు..
- కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో రెండో స్థానం..
- మొదటి స్థానమే లక్ష్యంగా పనిచేయాలి: జిల్లా కలెక్టర్

2 లో

## నల్లగొండ మార్కెట్ కమిటీచైర్ పర్సన్ గా - బైరెడ్డి హేమలత వెంకటరెడ్డి..

- 18 మందితో నూతన పాలకవర్గం ఏర్పాటు..
- వైస్ చైర్మన్‌గా వడ్డేపల్లి శ్రీరాములు.
- నూతన కమిటీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు..



**నల్లగొండ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):** నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ గా నల్గొండ మండలం ముషంపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి హేమలత వెంకట్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్‌పర్సన్‌గా బైరెడ్డి హేమలత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా వడ్డేపల్లి శ్రీరాములు నియమితులయ్యారు.

వివరాలు 2లో

# రాహుల్‌కు ఒక న్యాయం.. తెలంగాణలో ప్రతిపక్షానికి మరో న్యాయమా?

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో పోలీసులు అడ్డుకోవడం, అసెంబ్లీ ఎదుట నిర్వహించిన నిరసనలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు లేదా? అని నిలదీశారు.

### ఢిల్లీలో ప్రజాస్వామ్యం ఖూనీ అంటారు.. తెలంగాణలో ఏం చేస్తున్నారు?

ఢిల్లీలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ప్రతిపక్షాల ఆందోళనల పట్ల అనుసరిస్తున్న వైఖరిని సమీక్షించుకోవాలని గాదరి కిశోర్ కుమార్ సూచించారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో స్వేచ్ఛగా నిరసనలు చేపడుతున్నట్లే తెలంగాణలో బీఆర్ఎస్ కూడా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు నిర్వహించుకునేలా చూడాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నిరసనల సందర్భంగా పోలీసుల పట్ల వ్యవహరించిన తీరును ప్రస్తావిస్తూ, తెలంగాణలో మాత్రం ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు.

### ప్రభుత్వం నడుపుతున్నారా.. సర్కస్ నడుపుతున్నారా?

రాష్ట్రంలో పాలనపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం.. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం, వివాదాలను తెరపైకి తీసుకురావడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లిస్తోందని గాదరి ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లు, ఆస్తుల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించే నాయకులపై కేసులు నమోదు చేయడం, నిరసనలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వకుండా రాజకీయ విమర్శలతో కాలం గడపడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడుస్తోందా.. సర్కస్ నడుస్తోందా? అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.

### కరెంట్ కోసం రైతుల ధర్నాలు.. ప్రభుత్వానికి పట్టదా?

రాష్ట్రంలో విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గాదరి కిశోర్ కుమార్ ఆరోపించారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా లేక రైతులు ధర్నాలు చేస్తున్నా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.గతంలో ట్రాన్స్‌ఫార్మర్ డీడీల కోసం రూ.5 వేలు ఉండగా ప్రస్తుతం రూ.10 వేలకు పెంచారని ఆయన ఆరోపించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం, వ్యవసాయ రంగ సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని అన్నారు. రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రతిపక్షాలపై రాజకీయ విమర్శలు చేయడం వల్ల ప్రయోజనం లేదని పేర్కొన్నారు.

### కేటీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ సరిపోరు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పోల్చితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరితూగరని గాదరి కిశోర్ కుమార్ వ్యాఖ్యానించారు. రాజకీయ విమర్శలతో ప్రజలను పక్కదారి పట్టించడం మానుకుని పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, రైతుల సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### స్పీకర్ నోటీసులపైనా గాదరి స్పందన

తనకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పరువు నష్టం నోటీసులు పంపారని గాదరి కిశోర్ కుమార్ తెలిపారు. స్పీకర్ గౌరవానికి భంగం కలిగించేలా తాను మాట్లాడలేదని స్పష్టం చేశారు.దానం నాగేందర్ అంశంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను హైకోర్టు, సుప్రీంకోర్టులు తప్పుపట్టాయని తాను భావిస్తున్నట్లు పేర్కొంటూ, న్యాయస్థానాల నిర్ణయాల విషయంలోనూ ఇదే విధంగా నోటీసులు ఇస్తారా? అని ప్రశ్నించారు. ఈ అంశంపై స్పీకర్ తన వైఖరిని స్పష్టం చేయాలని కోరారు.

### రాహుల్ గాంధీ రేవంత్‌రెడ్డి వైఖరిని ప్రశ్నించాలి

తెలంగాణలో ప్రతిపక్షాల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించాలని గాదరి డిమాండ్ చేశారు. ఢిల్లీలో తాము నిరసనలు నిర్వహించుకునే స్వేచ్ఛను కోరుతున్న కాంగ్రెస్ నాయకులు.. తెలంగాణలోనూ అదే ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని అన్నారు.ప్రతిపక్షాల ఆందోళనలను అడ్డుకోవడం, పోలీసులను ప్రయోగించడం, కేసులతో భయపెట్టడం మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. రాజకీయ కక్షసాధింపు ధోరణిని విడనాడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తే మంచిదని హితవు పలికారు.ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నోముల భగత్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రామచంద్రు నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి, నేవూరి ధర్మేందర్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదాల సతీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిగా వెంకట్, మాజీ జెడ్పీటీసీ కోట్ల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మార్కెట్ కమిటీచైర్ పర్సన్ గా బైరెడ్డి హేమలత వెంకటరెడ్డి..

మొదటిపేజీ తరువాయి

మొత్తం 18 మందితో కూడిన నూతన పాలకవర్గానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకాలను ఖరారు చేసిన నేపథ్యంలో నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఐదో పాలకవర్గంలో చైర్‌పర్సన్ పదవిని ఓసీ మహిళల కేటగిరీకి కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి రెండేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నూతన పాలకవర్గం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌తోపాటు పాలకవర్గ సభ్యులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

### నల్లగొండ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం..

చైర్‌పర్సన్:
1. బైరెడ్డి హేమలత (భర్త: వెంకట్‌రెడ్డి)

వైస్ చైర్మన్:
2. వడ్డేపల్లి శ్రీరాములు (తండ్రి: కొండయ్య)

పాలకవర్గ సభ్యులు:
3. తిరుమల రాము (తండ్రి: సత్తయ్య)
4. కత్తుల కృష్ణయ్య (తండ్రి: లచ్చయ్య)
5. పిన్నపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (తండ్రి: లింగారెడ్డి)
6. మర్రి నరసింహ (తండ్రి: లింగయ్య)
7. వద్దె దామోదర్‌రెడ్డి (తండ్రి: వెంకట్‌రెడ్డి)
8. షేక్ సయ్యద్ (తండ్రి: షేక్ నూర్మొహమ్మద్)
9. గోని నరేష్ (తండ్రి: రాములు)
10. నల్లగొండ రాణి లింగస్వామి (తండ్రి: చిన్నరాములు)
11. పల్లెబోయిన లింగయ్య (తండ్రి: నరసింహ)
12. దేవిరెడ్డి లక్ష్మారెడ్డి (తండ్రి: వెంకట్‌రెడ్డి)
13. చిట్టిపోలు నాగయ్య (తండ్రి: నర్సయ్య)
14. గుండె రమేష్‌బాబు (తండ్రి: నర్సయ్య)
15. తిప్పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్
16. జిల్లా మార్కెటింగ్ అధికారి, నల్లగొండ
17. సహాయ వ్యవసాయ సంచాలకులు, నల్లగొండ
18. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్..

## నాగార్జున లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరీ మాతను నెలకొల్పి పాఠశాల ప్రాంగణంలో కొలువు తీర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ చేసిన ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడంతో పాటు గౌరవభావాలు పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మొగుళ్ల వెంకటనారాయణ,బిక్కి రామన్న,మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,హేమలత, సునీత, యాస్మిన్,శ్వేత, ప్రియాంక,పావని,స్వప్న, సంధ్య,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు అమలులో నల్గొండకు రాష్ట్రస్థాయి అవార్డు..

మొదటిపేజీ తరువాయి

**నల్గొండ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**

సమాచార హక్కు చట్టాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతోపాటు, చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించడంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు నల్గొండ జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారుల సమష్టి కృషి ఫలితంగానే ఈ గుర్తింపు దక్కిందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కలెక్టర్ అవార్డుతోపాటు జ్ఞాపికను అందుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. వివిధ శాఖల్లో సమాచార హక్కు చట్టం అమలు, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని స్వచ్ఛందంగా అందుబాటులో ఉంచడంలో ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వీరందరి సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించిందని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద అందిన కేసుల పరిష్కారంలోనూ నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందని కలెక్టర్ వెల్లడించారు. కేసుల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానానికి తీసుకెళ్లడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.



ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడంతోపాటు, సమాచార హక్కు చట్టం ఉద్దేశాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబురాలు

**చిట్యాల అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)**



చిట్యాల పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో బతుకమ్మ సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ బద్ధంగా బతుకమ్మను పేర్చి పండుగ సంబరాలను జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ చుట్టూ చేరిన విద్యార్థినులు, ఉపాధ్యాయినులు బతుకమ్మ పాటలు పాడుతూ లయబద్ధంగా నృత్యాలు చేశారు. పాఠశాల ప్రాంగణం బతుకమ్మ పాటలు, ఆటపాటలతో సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా విద్యార్థినులు చాటిచెప్పారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఐకమత్యం, సాంస్కృతిక విలువలను ప్రోత్సహించే లక్ష్యంతో పాఠశాలలో ఈ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినులు,ఉపాధ్యాయినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# చేగువేరా ఆశయాల సాధనకు విద్యార్థి, యువత ఉద్యమాలు ముందుకు సాగాలి

- డి వై ఎఫ్ వై పట్టణ కార్యదర్శి మొరిగాడి పృథ్వీ
- ఎస్.ఎఫ్. ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్

**ఆలేరు అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయం లో చేగువేరా వర్ధంతి నిర్వహించారు. చే గువేరా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మోరీగాడి పృథ్వీ , ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కాసుల నరేష్ లు మాట్లాడుతూ.. చే గువేరా ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజల విముక్తి కోసం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప విప్లవకారుడని అన్నారు. ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థులకు, యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో నెలకొన్న అన్యాయాలు, వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చేగువేరా ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడాలని వారు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు వడ్డెమాను విప్లవ్, పట్టణ నాయకులు ఎక్కల్ దేవి భాస్కర్ ,మొరిగాడి మహావీర్ ఎస్ఎఫ్ఐ నాయకులు మామిడాల సంపత్, కర్రె విజయ్,అందే సురేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# దేదీప్య హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**భువనగిరి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**





ఆర్.బి. నగర్‌లోని దేదీప్య హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరిం చుకొని పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, ఉపాధ్యా యులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి,సంప్రదా యబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ మహిళల ఆత్మీయతకు ప్రకృతి ఆరాధనకు,పూల ప్రాధాన్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మన సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యతాభావం, సామాజిక స్పృహ పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ టి.శేషగిరి రావు వైస్ ప్రిన్సిపాల్ రూప డైరెక్టర్లు రంగా రావు, రమ్య పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు జ్యోతి బబిత,సరిత,రిజ్వానా హేమలత,సంగీత,భవాని రేఖ,నందిక తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల ఉత్సాహ భరితమైన పాల్గొనడంతో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు కన్నుల పండువగా సాగాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదా యాలను భావి తరాలకు పరిచయం చేస్తూ విద్యతో పాటు సాంస్కృతిక విలువలకు ప్రాధాన్య తనివ్వడంలో దేదీప్య హైస్కూల్ ఎల్లప్పుడూ ముందుంటుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# జీనియస్ పాఠశాల లోఘనంగా బతుకమ్మ సంబరాలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న జాగృతి విద్య సంస్థ ల చైర్మన్




**భువనగిరి,అక్టోబర్ 9(ప్రజాజ్యోతి)**



తెలంగాణ సాంస్కృతి సంప్రదా యాలకు ప్రతీకైనా బ్రతుకమ్మ పండుగ సంబరాలు శనివారం స్థానిక జీనియస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఒకచోట పెట్టి విద్యార్థులు ఉత్సాహంతో అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలు చిన్నారులు ధరించిన వేషాదరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కార్యక్రమం అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి,సూర్యనారాయణ రెడ్డి రావణాసుర వద కార్య క్రమాలు నిర్వహించి అనంతరం,తల్లిదండ్రులకు విద్యార్థులకు పాఠశాల అధ్యాపక బృందానికి ముందస్తు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి,సుచరిత ఏవో జి రవి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# శివ రైస్ మిల్లు యజమానులు గంప నాగేందర్ మంచాల రవీందర్ ల పై క్రిమినల్ కేసులు నమోదు

## - 6,302 మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం కొరతగా గుర్తింపు..

## - 23కోట్ల 3లక్షల ధాన్యం పక్క దారి మళ్ళింపు

## - అధికారుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

**భువనగిరి,అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**

భువనగిరిప్రభుత్వ ధాన్యం నిల్వల్లో భారీ కొరత.విలువ జరిమానాతో కలిపి ఏకంగా రూ.23 కోట్లు దాటింది!

ప్రభుత్వానికి బియ్యం అప్పగించాల్సిన కస్టమ్ మిల్లింగ్ ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుతో భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాయిగిరి గ్రామంలోని శివ పారా బాయిల్డ్ ఇండస్ట్రీస్‌లో 6,302.80 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం కొరత ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఖరీఫ్ 202526 సీజన్‌కు సంబంధించి ఈ నెల 7న అధికారులు,సాంకేతిక సిబ్బందితో కలిసి మిల్లులో భౌతిక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో ప్రభుత్వ ధాన్యం నిల్వల్లో భారీ కొరత



ఉన్నట్లు గుర్తించినట్లు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ యాదాద్రి జిల్లా మేనేజర్ దాచేపల్లి హరికృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కొరతగా ఉన్న ధాన్యం విలువ, జరిమానాతో కలిపి రూ.23,03,67,347గా అంచనా వేసినట్లు ఫిర్యాదులో వెల్లడించారు. ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ చేసి, నిబంధనల ప్రకారం బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉండగా, నిల్వల్లో ఇంత భారీ కొరత ఏర్పడటంపై అధికారులు ఫిర్యాదు చేశారు.ఈ వ్యవహారంలో మిల్లు భాగస్వాములైన గంప నాగేందర్,మంచాల రవీందర్‌లపై చర్యలు తీసుకోవాలని కోరడంతో భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బి ఎన్ తిమ్మాపూర్ పునరావస కాలనీలో నీటి వసతి కల్పించాలని ఆర్డీవో ని కోరిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి,అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**

బస్వపూర్ రిజర్వాయర్ లో ముంపునకు,గురవుతున్న బి ఎన్ తిమ్మాపురం నిర్వాసితులకు కేటాయిం చిన పునరావాసఆర్ అండ్ ఆర్ కాలనీలో నీటి వసతి కల్పించాలని కొద్దిరోజుల క్రితం ఆర్డిఓ ని కలిసి సర్పంచ్,ఎడ్ల వెంకట్ రెడ్డి కోరడంతో,స్పందించిన ఆర్డీవో పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారు లు మరియు స్థానిక సర్పంచ్ తో కలిసి పునరావాస కాలనీని పరిశీలించారు.సర్పంచ్ ఆర్డీఓ తో మాట్లాడుతూ మా పునరావాస గ్రామంలో నిర్వాసితులు అందరు ఇండ్ల నిర్మాణం చేస్తు న్నారని ఇక్కడ తీవ్ర నీటి సమస్య ఉండడంతో నీటి ట్యాంకర్ల ద్వారా నీరును కొనుగోలు చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఇక్కడ నివసిస్తున్న వారికి కూడా నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. తక్షణమే నీటి సమస్యను పరిష్క రించాలని కోరారు. వెంటనే స్పందించిన ఆర్డీవో మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఎక్కడైతే నీటి లభ్యత ఉంటుందో అక్కడ బోర్లు వేసి నిర్వాసి తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తొందరగా నీటి వసతిని కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యూ ఎస్ పంచాయతీ రాజ్ అధికారులు ఆర్డీఓ కి విన్నవిస్తూ రెండు బోర్ పాయింట్లు చూడడం జరిగిందని,త్వరలో బోర్లు వేసి నిర్వాసితుల కాలనీకి నీటిని అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులలు సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ గ్రామస్థుల పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు

## ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్ బాలమణి భాస్కర్

**ఆలేరు అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఈ నెలలో జరగబోయే బతుకమ్మ దసరా పండుగ లను దృష్టిలో ఉంచుకొని పెద్దవాగులో ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బాలమణి భాస్కర్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దవాగులో ఉన్న కంపె చెట్లను తొలగించే ఆలేరు ప్రజలకు భక్తులకు అసౌకర్యం లేకుండా బతుకమ్మ ఆడుకోవడానికి దసరా పండుగ జరుపుకోవడానికి వీలుగా జెసిబి తో స్వచ్ఛవాగు కార్యక్రమాన్ని ప్రారంభించరూ. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్ జూకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, వానరాశి మరియమ్మ మార్క్, నాయకులు తాళ్లపల్లి మహేష్, రాములు కనకదుర్గ ఆలయ కమిటీ అధ్యక్షుడు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ నవభారత్ డిగ్రీ,పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**భువనగిరి,అక్టోబర్ 9(ప్రజాజ్యోతి)**

శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల, భువనగిరిలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ పాటలు ఆటలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను, ఐక్యతాభావాన్ని పెంపొంది స్తాయని అధ్యాపకులు అన్నారు.ఈ కార్య క్రమంలో అధ్యాప కులు,అధ్యాప కేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# శాస్త్రీయ సాగుతో రైతులకు అధిక లాభాలు

## - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి

**గడ్డిపల్లి,అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):**




శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ సాగు ఖర్చులు తగ్గిం చుకొని,అధిక దిగుబడులతో రైతులు మెరుగైన ఆదాయం పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి సూచించారు.సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో ఆత్మ,వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో శుక్రవారం నిర్వహించిన కిసాన్ మేళా నిర్వహించారు.వ్యవసా య ప్రదర్శన స్టాళ్లను గడ్డిపల్లి సర్పంచ్ నాగలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భం గా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు,నూతన సాగు పద్ధతు లపై రైతులు అవగాహన పెంచుకోవాల ని పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసాయం, చిరుధాన్యాల సాగు,ఉద్యాన పంటలు, పంటల యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు అందించే సూచనలు పాటిం చాలని తెలిపారు.వ్యవసాయంలో యాంత్రీకరణను వినియోగించుకోవడం ద్వారా సమయం,పెట్టుబడి ఆదా చేసుకోవచ్చున్నారు.వివిధ శాఖల అధికారులు తమ పథకాలు, రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు.రైతు లు ఎదుర్కొంటున్న సాగు సమస్యలకు శాస్త్రవేత్తలు పరిష్కారాలు సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త & హెడ్ డి.నరేష్, ఆత్మ డీడీపీ జి.నివేదిత,ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ స్టేషన్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సేవా నాయక్, టీఆర్‌వీకే శాస్త్రవేత్త డాక్టర్ కె.చంద్రశేఖర్, ఏఆర్ఎస్ కంపసాగర్ శాస్త్రవేత్త డాక్టర్ వి.శ్రీధర్,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సి.హెచ్. నరేష్, ఎ.కిరణ్,డి.ఆదర్శ్,ఎం. ఎన్.సుగంధి,డాక్టర్ పి.అక్షిత్ సాయి, ఎ.నరేష్,కవిత సిఆర్పి కేవీకే సిబ్బంది, బి.నాగేశ్వరరావు, బి.లింగయ్య, మండల వ్యవసా య అధికారి ప్రీతమ్ కుమార్, ఆత్మ ప్రతినిధులు, కోదాడ,హుజూర్‌నగర్ తుంగతుర్తి,సూర్యాపేట వ్యవసాయ అధికారులు,సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏస్) వివిధ పరిశోధ నా సంస్థల శాస్త్రవేత్తలు,రైతు ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ కుటుంబానికి పరామర్శ

**ఆలేరు అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ బిఆర్ఎస్ వార్డ్ మెంబర్ ఆలేటి నాగార్జున తండ్రి ఆలేటి సత్యనారాయణ ఇటీవల మరణించగా శుక్రవారం ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరివర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, గ్రామ సర్పంచ్ మంజుల మహేందర్ రెడ్డి, మహిళలు తదితరులు ఉన్నారు.



# ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చైర్మన్ దాసి శంకర్, మెడికల్ ఆఫీసర్ హైమావతి

**ఆలేరు అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**

గతంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి జిల్లా కలెక్టర్ సహకారంతో చేనేత కార్మికుల కోసం గతంలో చేనేత సహకార సంఘం వద్ద నిర్వహించిన హెల్త్ క్యాంపులో నమోదు చేసుకున్న వారికి కంటి పరీక్షలు నిర్వహించరూ. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి శుక్రవారం ఉచితంగా కంటి అద్దాలు హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ . హైమావతి చేతుల మీదుగా అందజేశారు. చేనేత కార్మికులకు మొత్తం 61 మందికి అద్దాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి గాడి పెల్లి రమేష్, వైస్ చైర్మన్ చింతకింది రంగ,సిహెచ్ఓ.సత్యవతి, ఏఎన్ఎం విజయలక్ష్మి, సంతోషిని,ఆశ వర్కర్స్, రమ, వాణి,హెల్త్ స్టాఫ్ తో పాటు చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక హజ్రత్ షేక్ అబ్దుల్ ఖదీర్ జిలానీ

## - దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి) :**

డిండి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన హజ్రత్ షేక్ అబ్దుల్ ఖదీర్ జిలానీ గంధోత్సవ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మత సామరస్యం, సోదరభావం, శాంతి, ఐక్యత వెల్లివిరియాలని ఆకాం క్షించారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి మెలిసి జీవించాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సౌభ్రాతృత్వాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ శాంతి, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి పాఠశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

## - పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భవిష్యత్తు: ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి

**మల్లేపల్లి, అక్టోబర్ 09,(ప్రజాజ్యోతి):**

మల్లెపల్లి మండల కేంద్రంలోని దసరా పండుగను పురస్కరించుకొని సంస్కృతి పాఠశాలలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులతో ప్రత్యేకంగా బతుకమ్మలను తయారు చేయించారు. అందంగా అలంకరించిన బతుకమ్మలను పరిశీలించి ఉత్తమంగా రూపొందించిన వాటికి మొదటి, ద్వితీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులు, తల్లులు సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి పర్యావరణంలో వస్తున్న మార్పుల ప్రభావంతో బతుకమ్మ పండుగకు అవసరమైన పూలు లభించడం రోజురోజుకూ కష్టతరంగా మారుతోందని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న వనరులను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా పిల్లలు చిన్నతనం నుంచే పూలు, నీరు, ఇతర ప్రకృతి వనరుల విలువను తెలుసుకోవాలని సూచించారు. బతుకమ్మ వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడమే కాకుండా ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని తెలియజేస్తాయని చెప్పారు. భావితరాలకు మన సంప్రదాయాలను అందించడంతోపాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని



వివరించారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందించడంతోపాటు ప్రకృతిపై ప్రేమ, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను అలవర్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

# హాలియాలో త్వరలో ఆధునిక కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి స్థల పరిశీలన

**హాలియా,అక్టోబర్9(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో వేగవంతంగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సి పల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తెలిపారు. స్థానిక అన్నపూర్ణ వ్యాపా రులు తమ వ్యాపార నిర్వహణకు, కూరగాయల విక్రయాలకు సరైన స్థలాన్ని కేటాయించాలని ఇటీవల చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. వ్యాపారుల విన్నపానికి తక్షణమే స్పందించిన చైర్మన్,శు క్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణంలోని రామాలయం పక్కన ఉన్న ఎస్ఎస్పీ




స్థలాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రామాలయం పక్కన ఉన్న స్థలం కూరగాయల మార్కెట్ షాపుల నిర్మాణానికి ఎంతో అనుకూలంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇక్కడ నూతన మార్కెట్ కాంప్లెక్స్ నిర్మించడం ద్వారా కూరగాయల వ్యాపారులకు శాశ్వత ఉపాధి కలగడమే కాకుండా,పట్టణ ప్రజలకు వినియోగదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ స్థలానికి సంబంధించిన సాంకేతిక,ఇతర నివేదికలను త్వరితగతిన సిద్ధం చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ సలహాదారులు చిట్టిప్రోలు కరుణాసాగర్,ఏఈ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ముందస్తు దసరా వేడుకలు

**చింతలపాలెం, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి) :**

దసరా పండుగను పురస్కరించుకొని చింతలపాలెం మండలం దొండ పాడు గ్రామంలోని ఎంపీపీ ఎస్సీ కాలనీలో ముందస్తు దసరా వేడుకల్లో భాగంగా మహిళలకు కుర్చీల ఆట, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. మహిళల్లో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం తోపాటు వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులుగా చీరలు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బ్లౌజ్ పీస్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస చారి, గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త పార్వతి, ఏపీపీ చైర్మన్ శివపార్వతి, పాఠశాల సిబ్బంది రాజేష్, లక్ష్మి, సుమతి, సుమయామినితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.





# ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి ఘన సన్మానం

**ఆలేరు అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ వాసవి, రేణుక ఎల్లమ్మ బసవ లింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా అయిత సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజలను భక్తి మార్గం వైపు పయనించే విధంగా కృషి చేస్తూ ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమాలు విశేష పూజా కార్యక్రమాలు భక్తి భజనలు నిర్వహిస్తూ, భక్తి భావంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇటీవల వినాయక చవితి సందర్భంగా ఉచిత మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం, కాచారంలో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి, వివిధ సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుంది అంటూ, ప్రజల్లోకి భక్తిని, సేవా భావాన్ని తీసుకు వెళుతున్నారని అన్నారు, వారితో పాటు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

## రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి

**ఆలేరు అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో సార్ ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా 51500 ఓటర్లకు నోటీసులు జారీ చేసి ఇప్పటివరకు 50679 ఓటర్లను విచారణ పూర్తి అయినవి అన్నారు. ఇంకా 821 ఓటర్ల విచారించవలసి ఉన్నదని అట్టి వాటిని కూడా వారం రోజుల్లోగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మరియు నూతనంగా ఓటర్లు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని తెలియజేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే రాజకీయ పార్టీల ప్రతినిధులు గాని ఓటర్లు గాని సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల నమోదుకు అవకాశం ఉన్నందున అర్హులైన అందరూ కూడా దరఖాస్తు చేసుకోవాలని అందుకు వచ్చేనెల 6 వ తేదీ వరకు గడువు ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ఆంజనేయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు దుపటి వెంకటేష్, కామెడీగారి కృష్ణ, సురేష్, నరేష్, సుందర్ ,నరేష్ నాయక్, ఎన్నికల నయాబు తాసిల్దార్ రామ్ దాసు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ వేడుకల్లో "ముక్తాపూర్ పాఠశాల సందడి"

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ ఎం.పి.యు.పి.ఎస్ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోచంపల్లి తహసీల్దార్ పరిగి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో విజయ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ మాట్లాడుతూ, పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు విద్యార్థులకు వారసత్వంగా అందుతాయని పేర్కొన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ముక్తాపూర్ పాఠశాల ముందుంటుందని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు ఉత్సాహంగా విద్యాబోధన అందించడం అభినందనీయమని అన్నారు.అనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు. ఈ టర్మ్‌లో ఉత్తమ సిబ్బందిగా ఎంపికైన ఉపాధ్యాయురాలు ఇటమోని పారిజాతను అధికారులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతులు మధుబాబు, ఉపాధ్యాయులు పద్మ, సంగీత, అరుణ, పల్లవి, భాగ్యమ్మ, లలిత, జయమ్మ, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుపై డీవైఎఫ్ఐ నిరసన

## ఎన్నికల కమిషనర్‌ను బర్తరఫ్ చేయాలి:

## - కవిడే సురేష్

**వలిగొండ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి న్యూస్):**

ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్న ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కవిడే సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం వలిగొండ అంబేద్కర్ చౌరస్తాలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఓట్ల తొలగింపునకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రపతి జోక్యం చేసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ధ్యానబోయిన యాదగిరి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, నాయకులు అనగంటి గణేష్, కోరబోయిన మహేష్, మైసోళ్ల నరేందర్, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# దాస్రు నాయక్ కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం

**దేవరకొండ, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి) :**



చందంపేట మండలంలోని బుడ్డోని తండాకు చెందిన నేనావత్ దాస్రు నాయక్ ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వద్య రమేష్ పరామర్శించారు. కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ మూడవత్ చిట్టి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో లాల్‌సింగ్ నాయక్, పరిపూర్ణ చారి, నేనావత్ చిన్ని కుమార్, చిత్రు, లావుడియా బాలు, శ్రీనివాస్, బోయపల్లి రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు 'ఆకాంక్ష' విద్యార్థి ఎంపిక

**హాలియా,అక్టోబర్9(ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సెప్టెంబర్ 30న నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 'ఆకాంక్ష' పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచి.600 మీటర్ల పరుగు పందెంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు రమావత్ పవన్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపల్ మోదాల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 10, 11 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నల్గొండ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు.క్రీడల్లో రాణించి పాఠశాలకు,జిల్లాకు కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టిన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు,వైస్ ప్రిన్సిపాల్ ఎండి కరీం,వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్ ఉపాధ్యాయులు అభినందించారు



# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## - ట్రినిటి పాఠశాలలో ముందస్తుగా కన్నులపండువగా బతుకమ్మ సంబురాలు
## - ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
## - సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్, కోమటిరెడ్డి లక్ష్మి








**చౌటుప్పల్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, స్థానిక మహిళా కౌన్సిలర్లు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆమె బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలతో ఆడిపాడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతిని పూజించే ఏకైక సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని అన్నారు. చెరువులను పూలతో అలంకరించి, ప్రకృతితో మమేకమై జరుపుకునే ఈ పండుగ మన సంప్రదాయాలకు సజీవ సాక్ష్యమని తెలిపారు. నేటి ఆధునిక కాలంలోనూ విద్యార్థిని విద్యార్థులు మన సంస్కృతిని గౌరవిస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. మన పండుగల విశిష్టతను నేటి యువత భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, చౌటుప్పల్ రామాలయం చైర్మన్ బొబ్బిల మురళి, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి కొనుగోలులో నిబంధనలు పాటించాలి..

## - రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలి..
## -16 మండలాల్లో 77 కొనుగోలు కేంద్రాలు.. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 అదనపు ప్రోత్సాహకం..
## - రైతుల నుంచి అదనపు వసూళ్లు చేస్తే చర్యలు తప్పవు..- డీఆర్‌డీఓ వై. శేఖర్‌రెడ్డి





**నల్లగొండ అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి):**

వానాకాలం 202627 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి వై. శేఖర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం నల్లగొండలోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో కొనుగోలు కేంద్రాల సిబ్బంది, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు, సంఘ సహాయకులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. జిల్లాలోని 16 మండలాల్లో 77 వరి కొనుగోలు కేంద్రాలు మంజూరైనట్లు తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల ప్రకారం పరిశీలించి, తేమ శాతం 17 లోపు ఉన్న ధాన్యాన్నే కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల వివరాలను వరుస సంఖ్యతో నమోదు చేసి, వ్యవసాయ విస్తరణ అధికారి ధ్రువీకరించిన తర్వాతే తూకం వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి రూ.2,441 మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన ఏడు రకాల సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500 ప్రోత్సాహకం అందిస్తారని పేర్కొన్నారు. ధాన్యం తూకంలో పారదర్శకత పాటించాలని, రైతుల నుంచి క్వింటాలుకు రూ.45 మాత్రమే కూలీ ఖర్చులుగా వసూలు చేయాలని, అదనంగా డబ్బులు లేదా ధాన్యం తీసుకోరాదని హెచ్చరించారు. రైతులకు బిల్లుల చెల్లింపులో జాప్యం చేయకుండా, కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ ఎం. శ్రవణ్‌కుమార్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఏ. మాధవి, కోశాధికారి వై. సునీత, జిల్లాలోని డీపీఎం పి.వీరయ్య , జిల్లాలోని డీపీఎంలు, ఏపీఎం, బాషపాక చంద్రశేఖర్ సంబంధిత ఏపీఎంలు, సీసీలు మరియు మార్కెటింగ్ ఎస్.సీ.ఆర్.పీ.లు జానకమ్మ, నాగలక్ష్మి, రేణుక, శాంత, స్వాతి, నిర్మల దీపిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామన్నపేట మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా అబ్దుల్ వహిద్ అంజాద్ ఏకగ్రీవ ఎన్నిక

**రామన్నపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం రామన్నపేట మండలంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో వార్డు మెంబర్ల ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గనగాని రమేష్, నియోజకవర్గ ఇన్‌చార్జి కావేటి శైలజ,





జిల్లా ఇన్‌చార్జి ఎడుమేకల మహేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో రామన్నపేట మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ వహిద్ అంజాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాధారపు మహేష్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము రామస్వామి, ఉపాధ్యక్షుడిగా సింగణబోయిన బాలరాజును ఎన్నుకున్నారు. అలాగే నకిరేకల్ నియోజకవర్గ కో-ఇన్‌చార్జిగా చిన్నపాక రమేష్, బాషమల్ల అనిత సంతోష్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు వార్డు మెంబర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వారి హక్కుల సాధనకు ముందుండాలని నాయకులు ఆకాంక్షించారు.

# ఆర్థిక సహాయం

**చిట్యాల అక్టోబర్ 9 ప్రజాజ్యోతి**

చిట్యాల మున్సిపాలిటీ కార్మికుడు మేడి శేఖర్ అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్లణ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపా యలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దేశపాక లతా రాజేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# శోభనాద్రిపురం పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## 65 మంది మహిళలతో మండలంలోనే అతిపెద్ద వేడుక

**రామన్నపేట అక్టోబర్ 9(ప్రజా జ్యోతి)**

శోభనాద్రిపురం ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన 65 మంది అక్కాచెల్లెళ్లు హాజరై ఈ కార్యక్రమాన్ని మండలంలోనే అతి పెద్ద బతుకమ్మ వేడుకగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బతుకమ్మ సంబరాల్లో ఆటపాటలతో రోజువారీ పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొంది దాదాపు మూడు గంటల పాటు సరదాగా గడిపారు. అనంతరం హాజరైన మహిళలకు ఆటల పోటీలు, విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు గ్రామ సర్పంచ్ కంచి మధుసూదన్ చేతుల మీదుగా చక్కని ఇత్తడి పూజా దీపాలను బహుమతులుగా అందజేశారు. దసరా సెలవులకు ముందు ఆఖరి పనిదినం కావడంతో క్యాంపస్ లోని 15 మంది మహిళా స్టాఫ్ రోజువారీ పని ఒత్తిడిని మర్చిపోయి ఆటలు, పాటలతో అలరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంచి మధుసూదన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులతో మహిళలు జరుపుకునే పండుగ కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే జరుపుకునే రాష్ట్ర పండుగ బతుకమ్మ అని, బతుకమ్మ పండుగ అందరి బతుకుల్లో సంతోషం,



ఆనందం తీసుకురావాలని, పిల్లాపాపలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో ప్రజలు కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ స్థాయి మహిళా ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడానికి సహకారం అందించిన గ్రామ మహిళలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**- ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపీచంద్**

**దేవరకొండ, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి) :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీక అని అన్నారు. పూలను పూజిస్తూ, పాటలు, ఆటలతో జరుపుకునే ఈ పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గణేష్, నగర సహకార్యవాహ కటకం ప్రవీణ్, ఏబీవీపీ నగర గర్ల్స్ కన్వీనర్ శ్రావణి, కావ్య, శిరీష, నగర జాయింట్ సెక్రటరీ యలమల హేమసుందర్, గుండాల శివరామరాజు, యలమల హేమేందర్, ఎండీ సర్ఫరాజ్, ఎండీ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలను సందర్శించిన పరీక్షల అధికారులు

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**

మండలంలోని మోడల్ స్కూల్, జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం జిల్లా కామన్ బోర్డ్ పరీక్షల కార్యదర్శి పాండు, ప్రభుత్వ పరీక్షల సహాయ కార్యదర్శి జై శ్రీనివాస్ సందర్శించారు. జూలూరు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 9వ తరగతి హిందీ సమాధాన పత్రాల మూల్యాంకనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి. ప్రభాకర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నాణ్యమైన దర్యాప్తుతోనే నేరస్తులకు శిక్షలు!

## - పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి..

## - మహిళలు, చిన్నారులపై నేరాల విషయంలో తక్షణమే స్పందించాలి..

## - సైబర్ మోసాలు, మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి..

## - పోలీస్ అధికారులకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశం..

**నల్లగొండ అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి):**






జిల్లాలో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా నమోదైన కేసులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, కోర్టు కేసుల పరిష్కారం, ఈ-సాక్ష్య, ఈ-సమ్మన్ల అమలుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించి, నేరస్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. హత్యలు, దొంగతనాలు, మహిళలు, చిన్నారులపై నేరాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసుల దర్యాప్తులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నేర స్థలంలో లభించే ఆధారాలను శాస్త్రీయంగా సేకరించి, ఈ-సాక్ష్య విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. కోర్టు సమన్లు, వారెంట్ల అమలులో జాప్యం లేకుండా చూడాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం చేసుకుంటూ కేసుల విచారణను వేగవంతం చేయాలని ఆదేశించారు. దొంగతనాలు, వాహనాల చోరీలు, చైన్ స్నాచింగ్‌ల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని పేర్కొన్నారు. మహిళలు, బాలికలపై నేరాల విషయంలో తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా అవగాహన పెంచాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి గస్తీ, వాహన తనిఖీలను ముమ్మరం చేయాలని, ప్రజల ఫిర్యాదులను గౌరవంగా స్వీకరించి సత్వర పరిష్కారం చూపాలని ఎస్పీ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ జి. రమేష్, డీఎస్పీలు కె. శివరామ రెడ్డి, రవి, శ్రీనివాసరావు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# దేవరకొండలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

**దేవరకొండ, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి) :**

ఖమ్మంవరంగల్‌నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో జనసేన నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు చిరాగ్ ప్రజీత్ గౌడ్, డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి శ్రీనివాస్, వినోద్ నాయక్ (ఓయూ), కొత్తగొల్ల నరేష్, ఒంటెద్దు మహేష్, మహేష్ కాటపాక, నవీన్ కాటపాక, కూకట్‌పల్లి జనసేన నాయకులు వేముల మహేష్, సంజయ్, మక్తల్ , శివప్రసాద్, బాదేపల్లి నరేష్ గౌడ్, బిజావర్ ఆంజనేయులు, కిషోర్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మునిపంపుల హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**రామన్నపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్న పేట మండలం మునిపంపుల హై స్కూల్, మరియు మునిపంపుల, దుబ్బాక ప్రాథమిక పాఠశాలల లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. పాఠశాల హెచ్ ఎం దొడ్డి స్వామి విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను వివరించారు. తెలంగాణ సంస్కృతి., సంప్రదాయాలను వివరించారు. గురువులు అందించే విలువలతో కూడిన విద్యను పొంది గొప్పగా ఎదగాలని, నైతిక విలువలు పెంపొందించుకోవాలని పర్యావరణంను పరిరక్షించుకోవాలని కోరారు . బతుకమ్మ పాటలు , "తగ్ ఆఫ్ వార్" వంటి కార్యక్రమాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందించిన షూస్, బెల్ట్, సాక్స్ ప్రదానం చేశారు. వందేమాతరం ఫౌండేషన్ వాలాంటీర్ గాదె పారిజాత, పాఠశాల ఉపాధ్యాయులు తిరుమల రెడ్డి, మనోహర్ , వసంత, ఝా. మంజుల, త్రివేణి ప్రసాద్ , +. మంజుల, రేవతి, సరోజ, పాల్వంచ హరికిషన్, లలిత , ధర్మేందర్ , రవి, రేణుక, వెంకటలక్ష్మి , శ్రీశైలం, సునీత, ఆఫీస్ సిబ్బంది రాకేష్, జాకీర్,



యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌస్–ఏ–ఆజమ్ గంధోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్

**దేవరకొండ, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి) :**

డిండి మండల కేంద్రంలో నిర్వహించిన హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (గౌస్–ఏ–ఆజమ్) గంధోత్సవంలో బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఉత్సవానికి తన వంతు సహాయంగా రూ.25 వేల విరాళం అందజేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జైపాల్ నాయక్, పీర్ మహమ్మద్, బషీద్, సతీష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాద బాధిత కుటుంబానికి "అర్బన్ బ్యాంక్ భరోసా"

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీమనపల్లి గ్రామానికి చెందిన మీసాల యాదయ్య కుటుంబానికి పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూ.లక్ష ప్రమాద బీమా చెక్కును అంద జేశారు. న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ సౌజన్యంతో మంజూ రైన ఈ చెక్కును మృతుడి కుటుంబ సభ్యురాలు మీసాల మంజులకు గ్రామ సర్పంచ్ కర్నాటి వరలక్ష్మి పాండు చేతుల మీదుగా అందిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందిస్తున్న సేవలు, ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు ఖాతాదారులకు ఎంతో ఉపయోగకరమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతాలు ప్రారంభించి, అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగాదేవి గురువయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు, బ్యాంకు మేనేజర్ రచ్చ శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# నవోదయ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**చింతపల్లి అక్టోబర్ 09(ప్రజాజ్యోతి)**



చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డులో ఉన్న నవోదయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆనంతుల జంగయ్య గౌడ్ మాట్లాడుతు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులు తెలుసుకోవా లన్నారు. తీరొక్క పువ్వులతో బాగవంతున్ని పూజించే గొప్ప సాంస్కృతి తెలంగాణ బతుకమ్మ పండుగ అన్నారు. నవోదయ పాఠశాలలో ప్రతిఏటా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నామని ఆయన అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతి కార్యక్రమలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఆనంతుల వంశీకృష్ణ, పాండు, సంధ్యారాణి, మాలతి,అమ్రిన్,కావ్య,రాణి,మౌనిక,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# లారీల నుంచి డీజిల్ దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

## - నగదు, కారు, సామగ్రి స్వాధీనం

**వలిగొండ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి న్యూస్):**



లారీల నుంచి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని వలిగొండ పోలీసులు అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు రామన్నపేట సీఐ రవికుమార్, వలిగొండ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో



నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. సెప్టెంబర్ 20న వలిగొండలోని భారత్ పెట్రోల్ పంపు వద్ద నిలిపిన లారీల డీజిల్ ట్యాంకుల తాళాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం తెల్లవారుజామున అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీల సమయంలో హైదరాబాద్‌లోని బోరబండకు చెందిన ఎస్.కె. సోహెల్ అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించినట్లు పేర్కొన్నారు. అతని నుంచి మారుతి బాలెనో కారు, రూ.1.75 లక్షల నగదు, డీజిల్ క్యాన్లు, ప్లాస్టిక్ పైపు, ఇనుప రాడ్డు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో నలుగురిని త్వరలో పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలి

**- విద్యుత్ కోతలను తక్షణమే నివారించాలి.**

**బీఆర్ఎస్ నాయకుడు కేతావత్ బీల్యా నాయక్**

**దేవరకొండ, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి) :**

వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి, విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాలని దేవరకొండ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు కేతావత్ బీల్యా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ అంతరాయాల వల్ల పంటలకు సకాలంలో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లోనూ విద్యుత్ కోసం పొలాల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేపట్టి, సాగునీటి సమస్యలను పరిష్కరించి పంటలను కాపాడాలని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కేతావత్ బీల్యా నాయక్ డిమాండ్ చేశారు.



ప్రజాజ్యోతి
శనివారం 10 అక్టోబర్ 2026

# అంగన్‌వాడీ సిబ్బందికి బీజేపీ నేతల సన్మానం

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలం లోని, ధర్మారెడ్డి పల్లి, జుబ్లాక్ పల్లి, ధోతిగూడెం, పెద్దగూడెం, పిలయపల్లి, అంతమ్మగూడెం, వంకమామిడి, దేశముఖి, గౌస్కొండ, హైదర్పూర్ గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను బీజేపీ నాయకులు సందర్శించారు. బిజెపి మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలే చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై దోతిగూడెం అంగన్‌వాడీ చిన్నారులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయమ్మలు, మహిళా ఆరోగ్య వాలంటీర్లను సన్మానించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యకు ప్రాధాన్యమివ్వాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోషణతోనే ఆరోగ్యకరమైన సమాజం

## పోషణ మాసం ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

**భువనగిరి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**

మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రీ-స్కూల్ పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవీందర్ మాట్లాడుతూ గర్భిణులు ప్రభుత్వ సేవలను వినియోగించుకుంటూ పోషకాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ మాట్లాడుతూ గర్భిణుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ టీచర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పోషణ మాసంలో భాగంగా 20 మంది గర్భిణులకు శ్రీమంతాలు, 10 మంది చిన్నారులకు అన్నప్రాశన, మరో 20 మంది పిల్లలకు ఉయ్యాల కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహించిన పోషణ కార్యక్రమాల వివరాలను డ్యాష్‌బోర్డులో ఎక్కువగా నమోదు చేసిన జిల్లాలోని 36 మంది అంగన్‌వాడీ టీచర్లను న్యూట్రిషన్ ఛాంపియన్లుగా సత్కరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, సుధ, సత్యవతి, సీడీపీఓలు వెంకటరమణ, నాజీ, పారిజాత తదితరులు పాల్గొన్నారు.







# ఈనెల 20న విజయదశమి (దసరా) పండుగల పౌరోహితుల నిర్ణయం

**నార్కట్ పల్లి, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):**

రామన్నపేట నార్కట్ పల్లి, మాంద్ర, యడవల్లి, సూర్య నగర్ కాలనీ, తిరుమలగిరి, నై బాయ్, ఉత్త టూరు, పిల్లి గూడెం పలు గ్రామాల్లో అర్చకత్వం, పౌరోహిత్యం చేస్తున్న బ్రహ్మశ్రీ డా" ఉత్తరా పల్లి నరసింహచార్యులు మాట్లాడుతూ... పదవ తారీఖు శనివారం ఎంగిలి పువ్వు బతుకమ్మ, 11 వ తారీకు ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు, 18 వ తారీకు ఆదివారం సద్దుల బతుకమ్మ దుర్గాష్టమి, 20వ తారీఖున విజయదశమి ( దసరా పండుగ నిర్వహించినట్లు ), మరియు 21 వ తారీఖున బుధవారం అమ్మవారి శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు చేసుకోవాలని, అర్చక పౌరోహితులు ఉత్తర పల్లి నరసింహచార్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



# తెలంగాణ బార్ కౌన్సిల్ నూతన సారథులకు ఏకే ఫౌండేషన్ ఘన సన్మానం

**హాలియా,అక్టోబర్9(ప్రజా జ్యోతి)**

తెలంగాణ హైకోర్టులో నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ సాముల వెంకట్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ చలకాని వెంకట్ యాదవ్‌లను ఏకే ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షులను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించి,వారి భవిష్యత్ పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు.న్యాయవాదుల సంక్షేమం, బార్ కౌన్సిల్ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ఈ ఇద్దరు నాయకులు తమ సమర్థవంతమైన పాలనతో మరిన్ని మంచి సేవలు అందిస్తారని అనిల్ కుమార్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు,చట్ట నిపుణులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



# కిసాన్ మేళాలో ఆకట్టుకున్న స్మార్ట్ సేద్యం సాగునీటి ఆదాకు విద్యార్థినుల సరికొత్త ఆలోచన

**గరిడేపల్లి,అక్టోబర్ 09(ప్రజా జ్యోతి):**

నేల తేమ ఆధారంగా పంటలకు నీటిని అందించే స్మార్ట్ ఇరిగేషన్ నమూనా కి సాన్ మేళాలో ఆకట్టుకుంది.ఏలూరు లోని సీహెచ్ఎస్‌డీ సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు గడ్డిపల్లి కేవీకేలో ఈ నమూనాను ప్రదర్శించారు.నేలలో తేమ తగ్గినప్పుడు నీటి సరఫరా ప్రారంభమై, తగినంత తేమ ఉన్నప్పుడు నిలిచిపో యేలా ఈ విధానాన్ని రూపొందించవచ్చ ని విద్యార్థినులు వివరించారు.దీంతో నీటి వృథాను అరికట్టడంతో పాటు రైతుల సమయం,శ్రమ,సాగు ఖర్చులు తగ్గుతాయని తెలిపారు.కూరగాయలు, ఉద్యాన పంటలు,నర్సరీల్లో ఈ సాంకేతికతను వినియోగించుకోవచ్చన్నారు.కిసాన్ మేళాలో సుమారు 300 మంది రైతులతో పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు,అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.






# తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ..

## - మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నల్గొండ అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ తొమ్మిది రోజుల పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మమేకమైన మన జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూలను పూజించే అపురూపమైన సంప్రదాయం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని, తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ఈ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. చెరువులు, ప్రకృతి వనరుల పరిరక్షణ ప్రాముఖ్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ మన సంస్కృతిని భావితరాలకు అందించే గొప్ప వారసత్వమని అన్నారు.మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, ఆటలాడుతూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఐక్యతకు, మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు.ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి హృదయంలో ఆశలను నింపాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా వర్ధిల్లాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మలు.

**నడిగూడెం, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి:**





తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నడిగూడెంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఆకృతుల్లో రంగురంగుల పూలతో స్వయంగా 100కు పైగా బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణాన్ని నింపాయి.బతుకమ్మ, బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు విశిష్ట గుర్తింపు తీసుకొచ్చాయని పాఠశాల కరస్పాండెంట్ మహేష్, ప్రిన్సిపాల్ బుస సులోచన తెలిపారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ పండుగ విశిష్టత, ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో స్థానిక చౌదరి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, రజియా, భవాని, జ్యోతి, మల్లిక, వీరకుమారి, సాజిదా, విజయ, స్వప్న, నాగమణి, రాంబాబు, సైదులు, నాగరాజు, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వంటగది నిర్మాణానికి శంకుస్థాపన

**గరిడేపల్లి,అక్టోబర్ 09(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలోని ఎంపీయూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో వంటగది నిర్మాణానికి గురువారం శంకుస్థా పన చేశారు.విద్యార్థులకు పరిశు భ్రమైన వాతావరణంలో మధ్యా హ్న భోజనం అందించేందుకు ఈ నిర్మాణం చేపట్టినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంజన్‌రెడ్డి తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమ న్నారు.నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందు బాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద నాగేశ్వర్‌రావు, కార్యదర్శి జి.సుస్మిత,ప్రధానో పాధ్యాయుడు ఎం.రాజారావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి సత్యనారాయణరెడ్డి,మాజీ సర్పంచ్ ఎస్.వెంకట్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ బారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు పెండెం సైదులు,యూత్ నాయకుడు భీమపంగు కోటేష్,గ్రామపంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.





# బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**దేవరకొండ, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి) :**

బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆనంద్ కిరీటి రెడ్డి, డైరెక్టర్ హారిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిరీటి రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, తొమ్మిది రోజులపాటు జరుపుకునే ఈ పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందని వివరించారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మలతో ఆటపాటలతో సందడి చేస్తూ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ఎంవీఆర్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

## - తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట..

## - కరస్పాండెంట్ గీతా రవికుమార్.

## - చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులకు ప్రోత్సాహం..

## - స్కూల్ ప్రిన్సిపల్ దేవులపల్లి కళ్యాణ్ శ్రీనివాస్‌రావు.

**నల్లగొండ అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను నల్లగొండ పట్టణంలోని శాంతినగర్‌లో గల ఎంవీఆర్ స్కూల్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల







పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి ఆటపాటలు, నృత్యాలు, కోలాటాలతో సందడి చేశారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు ఆహ్లాదకరంగా సాగాయి. ఈ సందర్భంగా ఎం వి ఆర్ స్కూల్ కరస్పాండెంట్ కొలనుపాక గీతా రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ దేవులపల్లి కళ్యాణ్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. విద్యా రంగంతోపాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లోనూ ఎంవీఆర్ స్కూల్ విద్యార్థులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. తెలంగాణ పండుగలు, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో సంస్కృతిపై గౌరవం, సామాజిక ఐక్యతా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ స్కూల్ చైర్మన్ కొలనుపాక రవికుమార్, కరస్పాండెంట్ కొలనుపాక గీతా రవికుమార్, ప్రిన్సిపల్ దేవులపల్లి కళ్యాణ్ శ్రీనివాస్‌రావు, పాఠశాల ఇన్‌చార్జి దేవులపల్లి సంతోష్, పీఈటీ అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫోన్‌పే పేరుతో మోసం..

# రూ.9 వేల సిగరెట్లతో పరార్!

**గరిడేపల్లి,అక్టోబర్ 09(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో ఫోన్‌పే చెల్లింపు పేరుతో మోసం జరిగినట్లు శనివారం ఆరోపణలు వెలువడ్డాయి. ఇద్దరు గుర్తు తెలి యని యువకులు రూ.9 వేల విలువైన సిగరెట్లను తీసుకుని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. కిరాణా దుకాణ యజమాని మేళ్లచెరువు చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన దుకాణానికి మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఇద్దరు యువకులు వచ్చి ఖరీదైన సిగ రెట్లు కావాలని అడిగారు. దీంతో చంద్రశేఖర్ భార్య గౌతమి రూ.9 వేల విలువైన సిగరెట్లను వారికి ఇచ్చారు. ఫోన్‌పే ద్వారా డబ్బు లు చెల్లించినట్లు యువకులు చెప్పడంతో గౌతమి తనిఖీ చేయ గా నగదు జమ కాలేదని గుర్తిం చారు. ఇదే విషయాన్ని ప్రశ్నించ గా మళ్లీ చెల్లిస్తామని చెప్పిన యువకులు సిగరెట్లతో సహా ద్వి చక్ర వాహనంపై అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యా దు చేశారు. పోలీసులు దుకాణ పరిసరాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. నిందితులను గుర్తించి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# విద్యార్థుల విజయానికి క్రమశిక్షణే పునాది

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

### - తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి సతీష్ గౌడ్

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**




విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవడంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి సతీష్ గౌడ్ అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగినప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని పేర్కొన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. నాయకత్వ లక్షణాలు, సమయపాలన, క్రమశిక్షణ అలవర్చుకోవడం ద్వారా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, చిన్నారులు విభిన్న వేషధారణలతో అలరించారు. ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేస్తూ అతిథులను ఆకట్టుకున్నారు. అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సతీష్ గౌడ్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పసునూరు ప్రభాకర్, పాఠశాల చైర్మన్ కర్నాటి శ్రవణ్ కుమార్, ప్రిన్సిపల్ మాస్టర్ కాశీనాథ్, సీత హరిప్రసాద్, ఆర్ల లింగస్వామి యాదవ్, మహమ్మద్ ఆజం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు

## తెల్లబల్లిలో లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత

నడిగూడెం, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి:



ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదేశాల మేరకు శుక్రవారం నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉపసర్పంచ్ లబ్ధిదారులకు ఈ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు సొంతింటిని నిర్మించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన నిరుపేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు తమ సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ విద్యార్థులతో ఘనంగా బతుకమ్మ సంబరాలు

దేవరకొండ, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి) :

నేరడుగుము మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ మహిళా పాఠశాలలో ప్రిన్సిపల్ పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పద్మ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ, పాటలు పాడుతూ జరుపుకునే ఈ పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలుసుకొని, వాటిని భావితరాలకు అందించాలని సూచించారు.



# శాసన మండలి చైర్మన్‌తో డీసీసీ అధ్యక్షుడి భేటీ..

- హైదరాబాద్‌లో గుత్తా సుఖేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పున్న కైలాష్ నేత..

నల్గొండ అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి):

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్న కైలాష్ నేత శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన శాసన మండలి చైర్మన్‌తో సమావేశ మయ్యారు. నల్గొండ జిల్లా రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ భేటీ మర్యాదపూర్వకంగా జరిగినట్లు అందిన సమాచారం వెల్ల డిస్తోంది.



# నన్ను రక్షించండి... నాకు ప్రాణహాని ఉంది!

## - రియల్టర్ దోకూరి ప్రభాకర్‌రెడ్డి ఫిర్యాదు.. జూలకంటి ఇంద్రారెడ్డి, అనుచరులపై ఆరోపణలు

## - వ్యవసాయ భూమిలోకి చొరబడి స్తంభాలు కూల్చివేశారని ఆవేదన.. ఎస్పీ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

నల్లగొండ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):

తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని ప్రముఖ రియల్టర్ దోకూరి ప్రభాకర్‌రెడ్డి పోలీసులను ఆశ్రయించారు. నల్లగొండ పట్టణ శివారులోని సాగర్ రోడ్డులో, ఎస్ఎల్‌బీసీ సమీపంలోని పాప్ పాల్ కళాశాల ఎదురుగా తనపై దాడికి ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించి నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తన వ్యవసాయ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి జేసీబీతో స్తంభాలను కూల్చివేశారని ఆరోపించారు. దీనిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా దుర్భాషలాడుతూ... చంపుతామని బెదిరించారని పేర్కొన్నారు. వ్యాపారవేత్త జూలకంటి ఇంద్రారెడ్డి, ఆయన అనుచరులు తనపై దాడికి ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. అక్కడి నుంచి వెళ్లిన తర్వాత కూడా తన కారును వెంబడిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని, దీంతో తనకు ప్రాణహాని ఉందంటూ అత్యవసర సేవల నంబరు 100కు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.

### భూమి వివాదమే కారణమంటూ ఆరోపణలు..

తన సొంత వ్యవసాయ భూమికి సంబంధించి న్యాయస్థానం నుంచి ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ, ఆ భూమిపై కన్నేసి కక్షపూరితంగా తనపై దాడికి ప్రయత్నించారని ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. గతంలోనూ జూలకంటి ఇంద్రారెడ్డిపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరువర్గాల పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే గతంలో తనపై కేసు నమోదు చేశారని ఆరోపించారు.




### ఎస్పీ విచారణ చేపట్టాలి..

తన ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి, తనకు ప్రాణరక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీని దోకూరి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. జూలకంటి ఇంద్రారెడ్డి, ఆయన అనుచరులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై పోలీసుల విచారణ, ఇరువర్గాల వాదనలు, అధికారికంగా వెల్లడైన వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజాజ్యోతి

శనివారం 10 అక్టోబర్ 2026

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

**చౌటుప్పల్, అక్టోబరు 9 (ప్రజా జ్యోతి)**

చౌటుప్పల్‌లోని గ్రీన్ గ్రోవ్ స్కూల్స్‌లో తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం బతుకమ్మ పాటలు మరియు పూల పరిమళాలతో ప్రత్యేక పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ వేడుకల్లో విద్యార్థినిలు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ఆకర్షణగా నిలిచారు. వివిధ రకాల పూలతో అందమైన బతుకమ్మలను తీర్చిదిద్ది, వాటి చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. పాఠశాల చైర్‌పర్సన్ వీణా అనిల్ రెడ్డి, డైరెక్టర్ శ్రీమతి సాదుపల్లి లక్ష్మి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ సంస్కృతిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. విద్యాభ్యాసంతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యకలాపాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జీఆర్ వివేకవాణి స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(ప్రజా జ్యోతి):**

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని జీఆర్ వివేకవాణి విద్యా మందిర్ హైస్కూల్ కరస్పాండెంట్ గుడిమళ్ల సంతోష్, ప్రిన్సిపాల్ గుడిమళ్ల స్వప్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జీఆర్ వివేకవాణి విద్యా మందిర్ హైస్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చేసిన కోలాటాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ సంబరాలని అన్నారు. బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు. విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దసరా నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

## - వాసవీమాత ఆలయంలో గోడపత్రికలు, పుస్తకాలు ఆవిష్కరణ

**మల్లేపల్లి, అక్టోబర్ 09,(ప్రజాజ్యోతి):**



మల్లేపల్లి స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న దసరా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలు, పుస్తకాలను శుక్రవారం స్థానిక వాసవీమాత ఆలయంలో సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో ఆర్యవైశ్య సోదరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు నీలా లక్ష్మయ్య, రాచమల్ల నర్సింహా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్త వెంకటేశ్వర్లు, పీఏపల్లి మండల అధ్యక్షుడు విడియాల రామయ్య, వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ కోశాధికారి పంపాటి శ్రీధర్, సముద్రాల ధనయ్య, వీరమల్ల వెంకటయ్య, దాచేపల్లి నరేందర్, విడియాల యాదగిరి, శంకర్, బూరుగు హరి, మంచికంటి జగన్మోహన్, సముద్రాల శేఖర్, దొడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో ది చెన్నై షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభోత్సవం..

- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సినీ తార రితికా నాయక్..
- కిక్కిరిసిన జనం... పండగ ఆఫర్లతో నల్లగొండ పరిసర ప్రాంతాల్లో సరికొత్త షాపింగ్ విప్లవం..
- ఈ మాల్ లో అన్ని రకాల ట్రెండీ కలెక్షన్లు అందుబాటులో ఉంటాయి..
- ప్రముఖ సినీ తార రితికా నాయక్..

**నల్గొండ అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి):**



నల్గొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ తార రితికా నాయక్ హాజరయ్యారు. మేనేజింగ్ డైరెక్టర్ టీజీఎస్‌డబ్ల్యూసీ కోర్ర లక్ష్మి, షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ మర్రి వెంకట్ రెడ్డి, డైరెక్టర్ కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ హేమా కవితా



దయాకర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి మాల్ ను ఆమె ప్రారంభించారు. అనంతరం మాల్ లోని పట్టు చీరల విభాగాన్ని సందర్శించి కలెక్షన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రితికా నాయక్ మాట్లాడుతూ.. నల్గొండ ప్రజల ఆదరణ చూసి చాలా సంతోషంగా ఉందని, దసరా, దీపావళి పండుగలకు ఈ మాల్ లో అన్ని రకాల ట్రెండీ కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



**నిర్వాహకులు మాట్లాడుతూ..**

పట్టణ ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరకే అందించాలనే లక్ష్యంతో ఈ షోరూమ్ ను ఏర్పాటు చేశామని, గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా ప్రత్యేక డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అల్లి మల్లికార్జున్ యాదవ్, అల్లి సుభాష్ యాదవ్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, పున్న గణేష్, వంగాల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీమరం లో ఘోర ప్రమాదం – బిల్ రీడర్ కు విద్యుత్ షాక్ – పరిస్థితి విషమం



**నల్లగొండ అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం భీమవరం గ్రామంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.కొప్పోలు సబ్ స్టేషన్ నుండి భీమవరం గ్రామానికి వెళ్లే 11 కేవీ ఫీడర్ లైన్ లో జంపర్ కలపడానికి వెళ్లిన నకిరేకల్ కు చెందిన బిల్ రీడర్ శ్రీనివాస్ కు తీవ్ర విద్యుదాఘాతం తగిలింది. నాజ తీసుకొని లైన్ ఆఫ్ చేసి పని చేస్తుండగా, సబ్ స్టేషన్ లో ఉన్న మరో బిల్ రీడర్ శరత్ నిర్లక్ష్యంగా లైన్ ఆన్ చేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.ఈ ఘటనలో శ్రీనివాస్ కు 75 శాతం కాలిన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతన్ని హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. బాధితుడికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.ఈ ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి, వైద్య ఖర్చులు భరించాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ఓటు మన హక్కు..

**నూతనకల్. అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**



నూతనకల్ మండల పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని నూతనకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇమ్మారెడ్డి నవీన్ రెడ్డి కోరారు.. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రులు, నిరు ద్యోగులు ఈ ఎన్నికలో మంచి నిర్ణయం తీసుకోవాలని ఆశిస్తున్నట్టు తెలిపారు..

# దసరా వేళ.. చెన్నకేశవపురం అభివృద్ధికి జోరు!

## – ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ.. పారిశుద్ధ్య సముదాయానికి శంకుస్థాపన

## – బతుకమ్మ ఘాట్ ప్రారంభం.. గ్రామంలో విద్యుత్ దీపాలు ఏర్పాటుకు ప్రత్యేక చొరవ.

**నడిగూడెం, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి:**

దసరా ఉత్సవాల వేళ నడిగూడెం మండలం చెన్నకేశవపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ మండల అధికారులతో కలిసి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిచ్చారు. ఇందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు









పత్రాలను పంపిణీ చేయడంతో పాటు, కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, బతుకమ్మ ఘాట్‌ను ప్రారంభించారు. అలాగే గ్రామంలో విద్యుత్ వెలుగుల సదుపాయాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. గ్రామానికి చెందిన కలకొండ నాగమణి (భర్త శ్రీను), మొలుగురి రాధ (భర్త గురూజీ), పెద్ది మిన్నమ్మ (భర్త చిన్న నరసయ్య)లకు సర్పంచ్ గోసుల రాజేష్ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వ పథకాలు దోహదపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని వీఓ భవనం పక్కన వి.బి.జి.ఆర్.ఏ.ఎం. కింద స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) ద్వారా మంజూరైన కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణం పూర్తయితే గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడటంతో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దసరా, బతుకమ్మ పండుగలను పురస్కరించుకుని మహిళలు సౌకర్యవంతంగా వేడుకలు నిర్వహించుకునేందుకు బతుకమ్మ ఘాట్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రారంభించారు. గ్రామంలో విద్యుత్ వెలుగుల సదుపాయాన్ని మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పండుగ వేళ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాల్సూర్, ఎంపీవో అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఈసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కటికల పుల్లయ్య, వార్డు సభ్యులు పచ్చిగోళ్ల స్వరూప్, కలకొండ మనోజ్, పప్పుల ఉపేందర్, శివరాత్రి వీరబాబు, పప్పుల ఉమ, సంకోజు కర్ణాచారి, దార విజయతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇంకుడు గుంత నిర్మాణం చేసుకోవాలి

## ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దటమే లక్ష్యం సర్పంచ్ ఆరూరి నరేష్



**మాడుగులపల్లి అక్టోబర్ 9:(ప్రజా జ్యోతి):-**

మాడుగులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ బాధ్యతగా తమ ఇళ్ల ముందు ఇంకుడు గుంతల నిర్మాణానికి ముందుకు రావాలని స్థానిక సర్పంచ్ అరూరి నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గ్రామంలో వర్షపు నీరు, వినియోగించిన నీరు రోడ్లపైకి చేరి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నది. మరియు భూగర్భ జల మట్టాన్ని పెంచేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు స్థలాన్ని కేటాయించి ఇంకుడు గుంత తవ్వుకునే ప్రయత్నం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి తప్పకుండా బడ్జెట్ విడుదలవుతుంది అందువల్ల గ్రామాభివృద్ధిని, పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ముందస్తుగా ఈ గుంతలను తవ్వుకోవాలి అని కోరారు మాడుగులపల్లిని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని, ప్రతి ఇల్లూ పరిశుభ్రతకు వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు.

# ధాంగ్ టా పోటీల్లో నరసింహారావుకు పతకం

**గరిడేపల్లి,అక్టోబర్ 09(ప్రజా జ్యోతి):**

జాతీయ స్థాయి ధాంగ్ టా ఛాంపియన్‌షిప్‌లో కీతవారి గూడెం గ్రామానికి చెందిన కోమరాజు నరసింహారావు కాంస్య పతకం సాధించి సత్తా చాటాడు.జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి గ్రామానికి,పాఠ శాలకు గర్వకారణంగా నిలిచా డు.కోమరాజు ఆంజనేయులు జ్యోతి దంపతుల కుమారుడైన నరసింహారావు నేరేడుచర్ల మండలం చిల్లెపల్లి కార్నర్ స్టోన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో చదు వుతున్నాడు.జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహించిన 32వ జాతీయ సీనియర్ ధాంగ్ టా ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని తన ప్రతిభతో కాంస్య పతకాన్ని కైవ సం చేసుకున్నాడు.ఈ విజయం తో నరసింహారావుపై పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపి సన్మానించింది.అతడి విజయంపై తల్లిదండ్రులు,ఉపా ధ్యాయులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



# బతుకమ్మతో సంస్కృతీ సంప్రదాయాల పరిమళం

**గరిడేపల్లి,అక్టోబర్ 09(ప్రజా జ్యోతి)**




మండల కేంద్రంలోనీ గడ్డిపల్లి పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశా లలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఉపాధ్యాయులు,విద్యా ర్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ డా.జె.ప్రసన్న కుమారి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని అన్నారు.ఇలాంటి వేడుకలతో విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.ప్రకృతిని గౌరవించ డం,ఐకమత్యంతో మెలగడం వంటి విలువలను బతుకమ్మ పండుగ చాటిచెబుతుందని పేర్కొన్నారు. భావితరాలకు తెలంగాణ సంస్కృతిని అందించ డంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు,విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# స్పందన డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(ప్రజా జ్యోతి):**



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు అన్నారు.శుక్రవారం స్పందన డిగ్రీ కళాశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు.తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మ అన్నారు.బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు.అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.